

# డెహాల్‌సింగ్...!

**షికారి కథ**

మహారాష్ట్రలోని నాటి మాహోర్ సంస్థానానికి వారసుడు రాజేమధుకర్ దేశ్‌ముఖ్ తన 88వ ఏట చెబుతున్న అనుభవాలు యివి. వాటిని జె.పి. వైద్య పొందికగా కూర్చి, దానికో చిత్రాన్ని సమకూర్చి నవ్య పాఠకులకు అందిస్తున్నారు.

సౌందర్యం – ధైర్యం – పరాక్రమం – తన గురించి సదైవంగా ఉండే జాగరూకత – ఈ అన్ని గుణాల మేళనం అంటే 'పులి'... పెద్దపులి...! అది చాలా క్రూరమైనదీ, ప్రాణ హాని చేస్తుందీ – రక్తపిపాసీ అని పులిని 'బద్‌నామ్' చేసేముందు మనం కొంచెం ఆలోచించే అవసరం ఎంతైనా వుంది.

పులి తన ప్రత్యేక పద్ధతిలో అడవి జంతువుల 'షికార్' చేస్తుంది... అది కేవలం ఉబుసుపోక చేసే 'టైంపాస్ హత్య' కాదు... అదీ కడుపు నింపుకోవాలి కదా! అడవి మధ్యలో, కీకారణ్యాల్లో పులివాత పడిన అడవి జంతువుల గురించి 'ఊరివాళ్ళ'కు ఏం చింత? కాని, ఎప్పుడైతే పులి అడవి హద్దులను దాటి, ఊరి పొలిమేరలూ దాటి – ఊళ్ళోని ''పెంపుడు జంతువుల''ను చంపి కడుపు నింపుకోవడం మొదలుపెడ్తుందో అప్పుడు ఊళ్ళో 'గగ్గోలు' ప్రారంభం అవుతుంది.

సూడి ఆవులు, అందమైన గిత్తలు, విలువైన ఎడ్ల జతలు, గుర్రాలూ, గేదెలూ, మేకలూ.... ఎప్పుడు 'మాయం' కావడం మొదలవుతుందో – 'ఊరివాళ్ళు' బెంబేలెత్తిపోతారు...

అడవిలో అడవి జంతువుల వేటకన్నా – ఊళ్ళో పెంపుడు జంతువులను 'సెలెక్ట్' చేసుకోవడం 'పులి'కి చాలా సుళువు...! మరి అలా 'ఊళ్ళో వేట' మొదలు...!! ఒకటి – రెండు – మూడు – నాలుగు... ఊళ్లో 'గగ్గోలు' – దావానలంలా మారుతుంది, ప్రభుత్వం కళ్ళు తెరుస్తుంది ... ఎప్పట్లా ఆలస్యంగా...!

'పులి'కి – నూతన నామకరణం చేస్తారు ఒళ్ళు మండి...! 'cattle lifter' .. 'Habitual cattle lifter' అనీ! అప్పుడు 'షికారీ' రంగంలో కొస్తాడు...

'షికా' – ఫారసీ పదం...! 'షహ' అన్నది 'షాహ్' (రాజా) అన్న మాటకు సంక్షిప్త రూపం... 'షాహ్‌కార్' అంటే 'రాజు'లు చేయాల్సిన 'పనులు'... 'షికార్' అన్నది 'షాహ్‌కార్' ప్రతిరూపం...! అంటే రాజులు చేసే కర్తవ్యం అన్నదే అని విదితమౌతుంది... ప్రజల హితం ... సంరక్షణ ... ఇవన్నీ రాజుల కర్తవ్యాలు కదా...! రాజరికాలు పోయాయి...! రాజ్యాలు తెరవెనక వెళ్ళాయి...!! ప్రజాస్వామ్యం వచ్చింది...! ప్రజలకోసం, ప్రజల చేత, ప్రజలే రాజులూ...! ప్రజలే రారాజులూ... ప్రజలే 'ప్రభుత్వం' అయిపోయిన రోజుల్లో...! 'షికార్' అప్రస్తుతం..! నిషేధం కూడా!!

మంచిదే!!

యుద్ధాలు వద్దంటాం మనం! అయినా సైన్యం కావాలి... సైనికులూ, సిపాయిలూ, సేనానులు 'ఏ క్షణం' అయినా 'రణరంగానికి' కదం తొక్కడానికి సిద్ధంగా వుండాలి..! అందుకే నియమం తప్పని కవాతులు...!!

అలనాడు...! ఆరోజుల్లోనూ 'సైన్యం'... 'కవాతులూ'.. వుండేవి...! 'రాజై'నా రణరంగంలో 'సిపాయే'గా...! తత్పరంగా... 'ఫిట్' ఉండాలి కాబట్టే 'షికార్'లు! ఆరోజుల్లో అది క్రీడా వినోదం కూడా...! ఈ 'షికార్' – అలనాడు – వాళ్ళకు సిపాయిల శిక్షణ...! రణకౌశల్యం...! యుద్ధకళ...!! అపరిహార్యం కూడా అయి వుండేది...!!!

నేను పుట్టి పెరిగిన రాజవంశంలో అవ్వన్నీ మామూలే..!

మా మాహోర్ హవేలీలో అలనాటి వాతావరణం 'అదే'...!

నడక రాకముందే 'గుర్రపు స్వారీ'లు...! కళ్ళు ప్రతిరోజూ చూసే దృశ్యాలూ... చెవులు వినే కథలూ... 'షికార్'లే! దానికితోడు 'మాహోర్' చుట్టుపక్కలా నయనానందకరంగా వ్యాపించిన చిక్కటి, దట్టమైన, పచ్చటి వనశ్రీ...! అందమైన అడవులూను!

వైభవం చాటే మహావృక్షాలు... దట్టమైన అడవి తీగలూ... డొంకలూ... సెలయేళ్ళూ... గలగలపారే నదీజలాలు... లోయలూ... అడుగడుగునా పలకరించే అడవి పక్షులూ... తత్తరపాటు పడే

కుందేళ్ళూ... చెంగుచెంగున ఎగిరే లేళ్ళూ... జింకలూ.. దుప్పులూ... కొండ చరియల్లో సంచరించే చిరుతలూ... అడవి మధ్యలో రమణీయతల శాంతిలో 'క్రూరత్వం' నరంనరం జీర్ణించుకున్న పులులూ...! అవ్వన్నీ కలిసిన 'అందాలే'... అలనాటి 'మాహోర్'...!

నేటికీ నా మనోఃఫలకంపైన చిత్రీకరించి వున్నాయి అలనాటి అందాలు...! బాల్యమంతా 'షికారీ'ల మధ్య – 'తుపాకు'ల మధ్య గడచిపోయింది.

గుర్రాలూ... గుర్రపు స్వారీ... తుపాకులూ... తూటాలూ.. షికార్...!

ఆ వాతావరణం నన్ను చుట్టుముట్టింది... బాల్యంలోనే...!

ఆ ఆత్మీయతల 'చల్లదనాలు'... ఇప్పటికీ 'వేడి'గానూ, 'వాడి'గానూ వున్నాయి...

'షికార్'కోసం మైళ్ళకు మైళ్ళు 'అడవి'ని కలయతిరిగాను...

ఆ నడకలో 'అలసట' వుండేదికాదు... అణువణువూ... అడుగడుగూ... ఉత్సాహమే!

ఎన్నో రాత్రులు 'మచాన్' (షికార్ కోసం, ముఖ్యంగా పులుల షికార్ కోసం చెట్లపై కూర్చోడానికి కూర్చునే ఏర్పాట్లు...)పై ఏకాంతంగా గడిపాను.. పైన మిణుకుమిణుకుమనే ఆశా కిరణాల్లాంటి తారకలు..! అడవిలాగే సుదూరంగా, అంతం కన్పించని చీకటి కాళరాత్రులు...! ఎప్పుడైనా 'షికార్' నా తుపాకి 'తూటా' హద్దులో రాదా అన్న జ్వలంతమైన ఆశ...! నమ్మకం...! దృఢ విశ్వాసం...!

ఆ అనుభూతులు 'అరేబియన్ నైట్స్' కన్నా రోచకంగానూ...

> **చెంగుచెంగున ఎగిరే లేళ్ళూ... జింకలూ.. దుప్పులూ... కొండ చరియల్లో సంచరించే చిరుతలూ... అడవి మధ్యలో రమణీయతల శాంతిలో 'క్రూరత్వం' నరంనరం జీర్ణించుకున్న పులులూ...! అవ్వన్నీ కలిసిన 'అందాలే'... అలనాటి 'మాహోర్'...!**

రోమాంచకంగానూ ఉండేవి...! నేటికీ వున్నాయి...!

ఒకవైపు క్రూరమృగాలూ...! మరోవైపు కేవలం తుపాకి ఆసరాతో పోటీపడే చీకటి రాత్రులు...!

మాహోర్ 'జగదాంబ' శక్తిపీఠం..! 'రేణుకా మాతా' – 'రేణూరాజు కన్య' – 'జమదగ్ని పత్ని' – 'అతిశూరవీరుడైన పరశురాముడి మాతా' – అన్ని రూపాలూ 'శక్తి' రూపాలే!

బహుశా ఆ 'శక్తి' ఆశీర్వాదాలు మా 'హవేలీ'పై ఉండి వుండొచ్చు...

'హవేలీ' బయట 'కూత దూరం'లో దట్టమైన అడవి...

'మచాన్'పై అనుభవించే 'చీకటి' ఏకాంతం...

'చప్పుడు' లేకుండా జీవించే 'శ్వాసలు'...

'వేగం' స్వంతం చేసుకున్న 'గుర్రాలపై'... సుదూర ప్రయాణాలు... 'సాహితీ గోష్ఠి' – లేదా 'కవి సమ్మేళనం'లో సాగే కవితా ఝురులు... 'వైభవ సంపన్న'మైన దర్బారులో 'పర్షియన్ తివాచీ'ల మీద... కొవ్వొత్తుల వెలుతురులో – బిలోరీ 'లస్టరు' దీపాల కాంతిలో సాగే తన్మయం కల్గించే గంధర్వగానం... గాన కచ్చేరీలు...

వాటన్నింటికన్నా – ముళ్ళ కిరీటం లాంటి సింహాసనం (ఎన్నాళ్ళు అదృష్టం వెన్నంటి వుంటుందో... ఎప్పుడు క్రిందికి లాగుతుందో ఎవరికి తెలీదు...) ... ఆ అన్నింటిల్లోనూ గౌరవప్రదమైన 'బైఠక్' (కూర్చుండే చోటు) నన్నడిగితే – 'పులి'కోసం ప్రతీక్ష చేస్తూ 'మచాన్'పై కూర్చోవడమే అని ఘంటాపదంగా చెప్తాను...

# బాల్యంలో బరువు వయస్సులో డయాబెటిస్‌కు గురువు




డా॥ ఎ. రవీంద్రనాథ్ రెడ్డి, MBBS FRSH
Member-American Soceity of Bariatric Physicians

26 ఏళ్ళ దీపక్ ఒక మల్టీనేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ దొరికిన తర్వాత ప్రి మెడికల్ చెకప్‌కు వెళ్ళినపుడు అతనికి డయాబెటిస్ ఉందని రక్తపరీక్షల ద్వారా తెలుసుకున్నాడు. దాంతో ఆ ఉద్యోగం అతని చేజారిపోయింది. ఆ షాక్‌ను తట్టుకోలేక తన ఫ్యామిలీ డాక్టరును కలిసినపుడు ఆయన **"మీ ఫ్యామిలీలో డయాబెటిస్ హిస్టరీ లేదు. కేవలం నీ అధిక బరువు వల్లే డయాబెటిస్‌కు గురికావల్సి వచ్చింది"** అని విన్నపుడు నిశ్చేష్టుడయ్యాడు. **"ఇటువంటి ప్రమాదం ముందుకు వస్తుందనే నేను ఇన్ని రోజులు బరువు తగ్గమని సలహా ఇస్తూ ఉన్నాను"** అన్న డాక్టరు మాటలు విని సిగ్గుతో తల వంచుకున్నాడు దీపక్. **"ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు ! బరువు తగ్గితే అన్నీ నార్మల్‌కు వస్తాయి"** అన్న డాక్టరు మాట వినగానే దీపక్‌కు ప్రాణం లేచి వచ్చినట్లయింది. వెంటనే వాళ్ళ ఫ్యామిలీ డాక్టరు **"నిమ్మరసం, మజ్జిగ, సలాడ్స్ తీసుకుంటూ పది, పదిహేను రోజుల్లో తగ్గే బరువు కేవలం శరీరంలో ఉండే నీరును తగ్గిస్తుంది. అదే విధంగా బ్యూటీక్లినిక్స్‌లో బరువు తగ్గితే కండరాలు కరగడం వల్ల బరువు తగ్గడం ద్వారా ఎముకలు సన్నబడడం, హార్ట్‌డామేజ్ కావడం జరుగుతుంది. కాబట్టి కొవ్వు తగ్గడం ద్వారా బరువు తగ్గించే మెడికల్ సెంటర్లో బరువు తగ్గితే కాంప్లికేషన్స్ ఏమీ ఉండవు కాబట్టి ఆ రకమైన ట్రీట్‌మెంట్ తీసుకుంటే మంచిది"** అని సలహా ఇచ్చాడు.

ఆ తర్వాత దీపక్ బరువు తగ్గించే మెడికల్ సెంటర్లో జాయిన్ కావడం, 15 కిలోల బరువు తగ్గి డయాబెటిస్ పూర్తిగా మటుమాయం చేసుకుని మరో మల్టీనేషనల్ కంపెనీలో జాయిన్ కావడంతో కథ సుఖాంతం అయింది.

గత నవంబర్ 14వ తేదీని ప్రపంచ ఆరోగ్య సంస్థ **(WHO)** "ప్రపంచ డయాబెటిస్ దినం" గా జరుపుకుంది. ఈసారి వారి స్లోగన్ ఏమిటంటే **"అధికబరువు పై యుద్ధం తద్వారా డయాబెటిస్‌ను అరికడదాం"**. దీనిని బట్టి ప్రపంచ వ్యాప్తంగా కేవలం అధిక బరువు వల్లే టైప్-2 డయాబెటిస్ వస్తుందని వారోవారు నిర్ధారణ అయింది.

మనదేశంలో ప్రస్తుతం ప్రతి 8 మందిలో ఒకరు డయాబెటిస్ బారిన పడ్డారు. 2030వ సంవత్సరానికల్లా ప్రతి నలుగురిలో ఒక్కరు డయాబెటిస్‌కు గురికావడం ఖాయం అని అంచనా.

మనిషి బరువు పెరుగుతున్నపుడు అతని శరీరపు కణాలు ఇన్సులిన్ హార్మోన్ సెన్సిటివిటీని కోల్పోయి, ఇన్సులిన్ రెసిస్టెన్స్ మొదలవుతుంది. అందువల్ల మన రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను ఇన్సులిన్ హార్మోన్ కంట్రోల్ చేసి, వివిధ కణాలలోకి పంపించే పని అసంపూర్ణంగా ఉండడం వలన రక్తంలో గ్లూకోజ్ నిలువలు పెరుగుతాయి. రక్తంలో గ్లూకోజ్ లెవెల్ పెరుగుతుంది కాబట్టి మన శరీరంలో ఇన్సులిన్ తయారు చేసే పాంక్రియాస్ గ్రంథి మరింత ఇన్సులిన్‌ను తయారుచేస్తుంది. ఈ రకంగా రక్తంలో పెరిగిపోతున్న గ్లూకోజ్ నిలువలు, ఇన్సులిన్ నిలువలు టైప్-2 డయాబెటిస్‌కు దారి తీస్తాయి. ఈ రకంగా బరువు పెరుగుతున్న మనిషి డయాబెటిస్ బారిన పడడంలో ఉన్న మెకానిజం ఇదే. బరువెక్కువగా ఉన్నవారు తాము ఉన్న బరువులో కేవలం 10% శాతం బరువు తగ్గినా డయాబెటిస్‌ను చాలా వరకు కంట్రోల్ చేసుకోవచ్చు.

మన శిరస్సు పైన ఉండే వెంట్రుకల దగ్గర నుంచి కాలిగోటి వరకు ఉండే అన్ని అంగాలను ఇబ్బందులకు గురిచేసే డయాబెటిస్ లాంటి భయంకరమైన జాడ్యం కేవలం బరువు తగ్గించుకోవడం వల్ల కంట్రోల్ చేసుకోవచ్చన్న సంగతి తెలిసికూడా అధిక బరువు ఉండేవారు బరువు తగ్గించుకునే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. అందుకు వారు ముందు తమ జీవితంలో భారీమూల్యం చెల్లించాల్సి వస్తుంది.

**ప్రతి శుక్రవారం సాయంత్రం 5-50 ని॥లకు డాక్టరు గారి సలహాలను మాటీవి 'సంజీవిని' ప్రోగ్రాంలో చూడవచ్చు.**

**CLINIC 2000**
*Makes the difference*

**Himayathnagar :** 203, Sai Datta Arcade
Besides Mitra Agencies Maruti Show Room,
Himayathnagar, Hyderabad-500 029.
Ph : 5566 9595, 5561 5599, 2763 5522 www.clinic-2000.com

**The only Medical Center for Overweight & Laser hair removal**



## కాజోల్ పుస్తకాల పిచ్చి

కాజోల్‌కి పుస్తకాలంటే చాలా ఇష్టం. ఆమె వద్ద దాదాపుగా వెయ్యి పుస్తకాలున్నాయి. కూర్చుంటే ఒక్క సిటింగ్‌లో చదివి పడేస్తుంది. మిల్స్ అండ్ బూన్ పుస్తకాలన్నా, అయాన్‌రాండ్ నవలలన్నా ఆమెకు మహాఇష్టం. అయితే కాజోల్ ఇండియన్ రైటర్స్ పుస్తకాలేవీ చదవలేదట. అందులో కల్పనకన్నా, వాస్తవం ఎక్కువగా వుంటుందట. జీవితంలో వున్న రియాలిటీ చాలక మళ్ళీ పుస్తకాల్లో కూడానా అంటోంది. ఇదిలా వుంటే కాజోల్‌ని సినిమాల్లోకి తేవాలని నిర్మాతలు తెగ ప్రయత్నిస్తున్నారు. కాని కూతురికి దూరంగా వుండడం తనకిష్టంలేదని తెగేసి చెబుతోంది.

అలనాటి అందమైన జ్ఞాపకాలు... అప్సరసల కథల్లా... ఇంకా 'తాజా'గా ఉన్నాయి నా మనసులో ... గుండెల్లో...!

అలాంటిదే ఓ అందమైన 'ఉదయం' తెల్లారింది...

మా 'హవేలీ'కి ఒక ఆగంతకుడు వచ్చాడు... మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నాడతను... యుద్ధానంతరం కొంతమంది 'ఆంగ్లేయ ఆఫీసర్ల' దగ్గర 'షికారీ'గా ఉన్నాడు... 'పులులనూ – చిరుతలనూ షికార్ చేశాడు... జంగల్ అంటే ఎనలేని వ్యామోహం...

జంగల్‌ను ప్రేమించే వాళ్ళంటే అంతులేని గౌరవం...!

ఆ ఆకర్షణే అతడ్ని మా 'హవేలీ'కి త్రోవ చూపించింది...

'హవేలీ'లో పాదార్పణం చేసిన అతడి 'అవతారా'న్ని మేమెవరమూ, ఎప్పుడూ మరచిపోలేము...

రెండు భుజాలపై... మూడు తుపాకులు...!

చేతిలో 'పొడుగాటి బల్లెం'...!

ఒకవైపు పొడుగాటి ఖడ్గం...! మరోవైపు సిక్కులకుండవల్సిన 'కృపాణం'...! ఈ 'లగేజి' తక్కువ ఉన్నదనో ఏమో – వాటి మధ్య ఇరుగ్గా ఉన్నా, హుందాగా వీపుమీద ఆసీనమై ఉన్నాయి – ఒక మిలిటరీ కాన్వాస్ బ్యాగ్! ఇంకో పెద్ద మూటలాంటి సంచి...!

అంత బరువు 'లోడ్'ను సునాయాసంగా భరిస్తూ ఆ 'మహానుభావుడు' నాందేడ్ నుంచి 'మాహోర్' వరకు దాదాపు వంద కిలోమీటర్ల ప్రయాణం కాలినడకన పూర్తిచేసి మా 'హవేలీ' చేరుకున్నాడు.

ఆ 'చలతా ఫిరతా ఆయుధాల ప్రదర్శనశాల'ను చూసి నేనేకాదు, అందరం ఆశ్చర్యపోయాం. అతడి సుదీర్ఘ షికారీ జీవితం, అనుభవాలు, సైనిక నిశిత దృష్టి, క్రమశిక్షణాతత్వం చూసి నాన్నగారు ముచ్చటపడి 'హవేలీ'లో ఉంచేసుకున్నారు..

'టెహెల్‌సింగ్' అతని పేరు...!

అనతికాలంలోనే మా 'దోస్తీ' కుదిరింది.. 'ఛోటే మాలిక్' అంటూ నాకు షికార్ కథలు చెప్పేవాడు... కథలు చెప్పే విధానం అద్భుతంగా ఉండేది... సవిస్తారంగా, వివరణాత్మకంగా, షికార్ మెళకువలూ, ప్రాత్యక్షికాలతో సాక్షాత్తు 'షికార్' చేసిన అనుభూతి మళ్ళీ మళ్ళీ కల్గించేవాడు.

వివరించే శైలి, సాధికారికమైన పంజాబీ లేకాతో సాగే 'గానం'లా ఉండేది....! అతడినుంచి ఎన్నో షికారీ మెళకువలూ, కిటుకులూ ఆత్మసాతం చేయగలిగాను నేను.

మా నాన్నగారి పరిశీలనా దృష్టి చాలా గొప్పది... ఏదైనా సునిశితంగా గమనించే వారు... ఆయన నిర్ణయాలూ, భావాలూ, ఎప్పుడూ తప్పేవి కావు...

ఆయన ... 'ఫలానాది అసామాన్యమైనది... సాక్షాత్తు రత్నమే' అంటే ... అది నూటికి నూరుశాతం 'రత్నమే'...! మరి, అది ఖడ్గాలేకానీండి, తుపాకులే కానిండి, టెహెల్‌సింగ్ లాంటి మనసు గల 'వ్యక్తిత్వాలే' కానీండి!

అతిచిన్న వయస్సులో 'తుపాకిలూ', 'నిషాన్ బాజీ'లంటే నా మక్కువను చూసిన టెహెల్ సింగ్‌కు నేనంటే ప్రాణం... ఒకరకంగా 'నా తుపాకుల... షికార్ల పిచ్చి'కి అతనూ, రాజాలే 'ఆజ్యం' పోసింది...

చిన్నన్నయ్య – నాన్నగారికి చెప్పి నాకోసం ప్రత్యేకంగా 'ఎయిర్‌గన్' తెప్పించాక అనతికాలంలోనే నేను మంచి 'గురి' చూసి కొట్టడం నేర్చుకున్నాను... నా 'తుపాకి గురి' మా నాన్నగారికి చూపించాలని తహతహలాడే వాడు టెహెల్‌సింగ్! ఎందుకంటే ... తర్ఫీదు అతనిది!

నాన్నగారు ఎప్పట్లా పడక్కుర్చీలో కూర్చుండి ఉన్నారు... ఆవేళ...!

తివాచీపై మా 'దీవాన్ గారు' – 'తుకారాం జగత్' ఏదో మాట్లాడుతున్నారు... ఓవైపు కల్వంలో 'పాన్' దంచుతూ! చుట్టూరా 'భావుదేవ్' – 'జైరామ్‌భోపీ' – 'తాత్యాగురూ' – 'తాళంభట్' కూర్చుండి 'సై'... 'సై' అంటున్నారు...

టెహెల్‌సింగ్ సిపాయి నడకతో వచ్చి, అణకువగా నమస్కరించాడు... తలవంచి వినయంగా నిలబడ్డాడు... నాన్నగారికీ 'టెహెల్‌సింగ్' అంటే అభిమానం...!

నవ్వి, కళ్ళతోనే అడిగారు... 'ఏమిటీ?' అని...

– 'బడే సాహెబ్...! ఆజ్ ఛోటే మాలిక్ కా నిషానా ఆప్‌కో బతానాహై!' అన్నాడు నాన్నగారు మళ్ళీ నవ్వారు... 'సరే!' అని తల ఊపారు...

టెహెల్‌సింగ్ మాటలను అక్కడ ఉన్నవాళ్ళంతా 'ఒక ప్రశ్న చిహ్నం'లా గమనిస్తున్నారు... అవేమీ పట్టించుకోకుండా అతడు దీక్షగా జేబులు తడుముకుంటున్నాడు...

– 'ఏం కావాలి?' నాన్నగారు అడిగారు కొంచెం ఆసక్తిగా...!

– 'ముఝే వక్ సిక్కే కీ జరూరత్ హై!' అన్నాడు టెహెల్ వినయంగా...

'సిక్కా' అంటే 'రూపాయి నాణెం'... నాన్నగారు తుకారాం జగత్ వైపు దృష్టి సారించడం – 'తుకారాం' ఒక రూపాయి నాణేన్ని టెహెల్‌సింగ్ వైపు విసరడం... అది అతను లీలగా అందుకోవడం... చకచకా జరిగిపోయాయి...

దర్బార్ హాల్...!

అందరూ కుతూహలంగా చూస్తున్నారు...

టెహెల్‌సింగ్... ఎప్పటి నడకతో... ఎయిర్‌గన్ నా చేతుల్లో పెట్టి... చకచకా నడిచి దూరంగా గోడ వైపు వెళ్ళి 'స్టైల్'గా నిలబడ్డాడు... అతడు ఎడమ బొటనవేలు – చూపుడు వేలుతో 'రూపాయి నాణే'న్ని సొగసుగా చిటికెలో పట్టి, అతని తలకు కాస్తంత దూరంగా పట్టుకున్నాడు...

కుడి చేతి చూపుడువేలుతో 'నాణే'న్ని చూపించి - 'మిలిట్రీ' గొంతుతో గట్టిగా ఆదేశించాడు... 'ఛోటే మాలిక్... యహాఁ నిషానా దేఖో ఔర్ ఉడావ్....!''

తివాచీ మీద కూర్చున్న వాళ్ళు కలవరపడిపోయారు...

మా దీవాణ్ గారు కంగారుగా అరిచారు.. ''అరేయ్! టెహెల్‌సింగ్... నీకేమైనా పిచ్చా? తుపాకితో ఏమిటీ హాస్యాలూ...? చెయ్యో, మొఖమో బద్దలవుతాయి... వెళ్ళు...! జరిగింది చాల్లే...! ఇంకా తమాషా వద్దు...! వెళ్ళు...! నీ పని చూసుకో!''

మా నాన్నగారు ఓసారి 'దీవాణ్ గారి'వైపు - మరోసారి 'టెహెల్‌సింగ్' వైపు, మళ్ళీ నావైపు చూసి... మెల్లగా నవ్వారు...

అది చూసి టెహెల్‌సింగ్ మళ్ళీ 'మిలట్రీ ఆర్డర్' ఇచ్చాడు...

...'యహాఁ దేఖో... ఔర్ ఉడావ్!!'

ఆయన మొహంలో

... గడ్డం.. మీసాలు...

అతడిలో ఏ భావాలూ

లేవు.... కళ్ళు మాత్రం

నిశితంగా ... కరుడుగా

చూస్తున్నాయి...

నేను జాగ్రత్తగా గురి చూసి... 'ట్రిగ్గర్' ఒత్తేశాను...

'ఛెళ్ళు'మని చప్పుడు చేస్తూ నాణెం లేచి పడిపోయింది.

నాన్నగారి....

'బొంగురు నవ్వులూ'...

టెహెల్‌సింగ్ ... 'శాబాష్...! ఛోటే మాలిక్...' అరుపులూ...

తివాచీ మీద 'నవ్వుల... ప..క..ప..క..లూ...

అన్నీ ఒకేసారి సాగాయి.

''తుకారాం జగత్' గారి నవ్వు అంటే సాక్షాత్తు మేఘాల గర్జనలు...

పైకప్పు లేచిపోవాల్సిందే... (మా హవేలీ అలాంటి ఎన్నో గర్జనలను భరించి, తట్టుకున్నది...) ఆయన మొహంమీద పిడికిలి మందం మీసాల చాటు 'హోహ్హోహ్హ' నవ్వు వెల్లివిరిసింది... బరువైన రెండు చేతులూ పైకెత్తాడు ఆయన... క్షణంలో నేను ఆయన ఒళ్ళో వాలాను...

ఆయన పులి లాంటి పెద్దపెద్ద చేతి పంజాలు... ఎంతో మార్దవంగా, ప్రేమతో, అనురాగంతో నా వీపుమీద కదలసాగాయి...

నాన్నగారు నవ్వుతూనే ఉన్నారు...

నాకెందుకో అమ్మ జ్ఞాపకం వచ్చి... చప్పున కళ్ళకు నీళ్ళొచ్చాయి...

'తుకారాం భగత్' చేతులు నా వీపు మీద కదులుతూనే వున్నాయి... దూడ మీద ఆవు నాల్కతో రుద్దినట్టు...!

రూపాయి నాణెం ఎగిరిపడ్డా, కదలకుండా, తన చిటికెను అలాగే పట్టి టెహెల్‌సింగ్ పలికాడు... 'దేఖియే... రూపయా తో ఉడ్‌గయా... నాఖూన్ భీ షాబుత్ హై...' (చూడండి ... రూపాయి ఎగిరిపోయింది... కాని గోటికి్కూడా దెబ్బతగల్లేదు...)...

నిర్వికారంగా పలుకుతున్న టెహెల్‌సింగ్‌కు నా మీద నమ్మకం ఉండింది!

నాన్నగారికి నేనంటే ఎనలేని వాత్సల్యం... కాని, ప్రదర్శించేవారు కాదు.. పిల్లలను ఎత్తుకొని ముద్దూముచ్చట్లు చేయడం ఆయనకు అంతగా నచ్చేది కాదు... అవ్వన్నీ 'అమ్మ' చెయ్యాలి... మరి నాకైతే 'అమ్మ' లేదు... ఆ 'జిమ్మేదారీ' మా 'దీవాణ్' గారు తీసుకున్నారు... ఇంట్లో చిన్నన్నయ్య దగ్గర్నుంచీ ప్రతివారూ నేనంటే ఎంతో శ్రద్ధవహించేవారు... ఎప్పుడూ నేను నవ్వుతూ, ఆనందంగా ఉండాలనీ చూసేవారు...

నా 'తుపాకీ - గురి' చాలా మామూలు విషయమే కావచ్చు... కాని, అందరూ చప్పట్లు కొట్టీ, 'వాహోవా'... 'శెభాష్...' అంటూ ఆకాశానికెత్తేశారు.... నాన్నగారి మొహంలో చిరునవ్వు ఇంకా వెలుగుతూనే వుంది...

నా 'తుపాకీ - గురి' చాలా మామూలు విషయమే కావచ్చు... కాని, అందరూ చప్పట్లు కొట్టీ, 'వాహోవా'... 'శెభాష్..' అంటూ ఆకాశానికెత్తేశారు.... నాన్నగారి మొహంలో చిరునవ్వు ఇంకా వెలుగుతూనే వుంది...

నేను లేచి నిలబడ్డాను...

నా చేతిలోంచి 'ఎయిర్‌గన్' అందుకున్నాడు ఎంతో అపురూపంగా...

టెహెల్‌సింగ్...!

కిందపడ్డ 'రూపాయి నాణాన్ని' ఎంతో పారవశ్యంగా చూసి 'దీవాన్' గారికి అందించాడు...

ఆయన పిడికెడు గుబురు మీసాల మాటున ముసిముసి నవ్వులు నవ్వుతూ 'అది చిన్నబాబుది... అతనికే ఇచ్చేయ్... 'ఎయిర్‌గన్' కోసం 'ఛర్రా'లు తెచ్చుకుంటాడు ఆ రూపాయితో' అన్నారు...

రూపాయిని నా చేతిలో పెట్టి - 'గన్' తీసుకొని ఆయుధాల గదివైపు వెళ్ళబోతూ... ఒకక్షణం నాన్నగారి వైపూ, తర్వాత నిశ్శబ్దంగా నావైపు చూసి టెహెల్‌సింగ్ అన్నాడు... అభిమానంతో...

...''బడేమాలిక్! ఛోటే మాలిక్ హోంగే ఆప్‌కే లడకే... లేకిన్ మేరా 'షాగిర్ద్' హై...!''

(పెద్దమాలిక్...! చిన్నబాబు మీ చిరంజీవే కావొచ్చు... కాని, నా శిష్యుడు...) హాల్ నిండా ఇంకా సాగుతున్నాయి చప్పట్లూ...! నవ్వులూ...!

నా జీవితంలోని నేను పొందిన మొట్టమొదటి బహుమానం...

మొట్టమొదటి 'కమాయీ' (ఆదాయం) తళతళా మెరిసే 'రూపాయి నాణెం' నా 'అరిచేతుల్లో' ఇమడటం లేదు...

చేసేది లేక నేను నా చిన్ని రెండు చేతుల్లో బిగించాను...!

– డా. జె.పి. వైద్య




ఆధునిక దంత వైద్యం

డా॥ పి.వి.పార్థసారథి

M.D.S., F.A.A.C.D. (USA)

కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

## అందమైన చిరునవ్వుకు వయసు అడ్డం కాదు

ఎవరైన - ఏ వయసు వారైనా అందంగా నవ్వాలనుకుంటారు. కాలేజి వయసు దాటాక మాట్లాడినా, నవ్వినా తళుక్కున మెరిసే అందమైన చిరునవ్వు అదృష్టంగా భావిస్తారు. అది కొందరికే సొంతమని అనుకొనే రోజులు పోయాయి. మనం ఎంత ఆరోగ్యంగా ఉన్నా, సిరి సంపదలున్నా, ఎంతో గొప్పగా తయారైనా ముఖాన అందమైన చిరునవ్వు, అందుక్కావలసిన అందమైన పలువరుస లేకుంటే అంతా వృధాయే!

ఒకప్పుడైతే ఆధునిక టెక్నాలజీ అందుబాటులో లేకపోవడం, అవగాహనా రాహిత్యం వల్ల మన బతుకింతేనని సర్దుకుపోయారు. ఈ రోజు అలాకాదు. చిరునవ్వుని పాడు చేసే ఎటువంటి సమస్యనైనా చిటికలో పరిష్కారం చూపగల 'ఆధునిక దంత వైద్యం' మీ ముందుంది.

యుక్త వయసులో అందంగా కనిపించిన పళ్ళు, చిరునవ్వు నడి వయసు కొచ్చేసరికి ముఖంలో మార్పులొచ్చి ఇబ్బందిగా కనిపించవచ్చు! సమస్యల గురించి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం,



సంతృప్తినివ్వని చిరునవ్వు



చికిత్స తరువాత

చిరునవ్వుని మరింత వికారంగా చేస్తాయి. ఉదా॥ ఒకప్పుడు కనిపించని ఎత్తు పళ్ళు, పళ్ళ మధ్య సందులు తరువాత రోజుల్లో రావడం, తెల్లటి ముత్యాల్లా మెరిసే పళ్ళ రంగు మారి పసుపు పచ్చగా ఆకర్షణ కోల్పోవడం, నవ్వినపుడు వికారంగా కనిపించే చిగుర్లు వంటి ఎన్నో సమస్యలు మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులకు సరైన పరిష్కారాన్ని చూపి అద్భుత ఫలితాలను అందిస్తుంది 'ఆధునిక దంత వైద్యం'.

పార్థ దంత వైద్యశాల & రీసర్చి సెంటర్

600/44/77, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.

ఫోన్:0877-2250555, 2250105